క్లుప్తంగా

నియామకం



నిజామాబాద్ సిటీ: తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నిజామాబాద్‌కు చెందిన రచయిత, టీచర్ బానోత్ ప్రేమ్‌లాల్ నియమితులయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడీ సతీష్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి ప్రేమ్‌లాల్ కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్ పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రద్ధానంద్ గంజ్‌లో పసుపు రైతులకు మంగళవారం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్, మన సంకల్పం వికసిత్ భారత్ ప్రతులను 36వ డివిజన్ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. మరోసారి ఎంపీగా అర్వింద్ ధర్మపురిని గెలిపించాలన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో మంగళవారం 'ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్' కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. ఈనెల 9, 10తేదిల్లో తెలంగాణ యూనివర్సిటీలో 'ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అతిథులుగా ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటారన్నారు. నాయకులు వేణు, పరమేశ్వర్, లత, నికిత, జూలీ, నితిన్, సంతోష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. పోటీల్లో అంబేడ్కర్ యూత్ జట్టు విజేతగా, శివాజీ యూత్ జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేతలకు బహుమతులను సామాజిక కార్యకర్త పులిసాగర్, నాయకులు కర్సం మోహన్, ఆశిష్, రాజన్న, యువజన సంఘాల నాయకులు అభిషేక్, శ్రీకాంత్, రంజిత్ అందజేశారు.

మహిళల సమస్యలపై పోరాడాలి



ఖలీల్‌వాడి: సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలే కాకుండా అభ్యుదయవాదులైన పురుషులు కూడా పోరాడాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మంగళవారం బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని భారతదేశంలో బహుజన శ్రామిక మహిళా స్వయంగౌరవ దినోత్సవంగా జరపాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కారణంగా మహిళలపై రోజురోజుకూ జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలు ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ ప్రతినిధులు దండు జ్యోతి, ఆకుల సుజాత, లావణ్య, స్వాతి, శైలజ, గంగా, నీలా వర్ష, లక్ష్మీ పాల్గొన్నారు.

మున్సిపల్ తైబజార్ వేలం

బోధన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్, డీఈఈ శివానందం పట్టణ తైబజార్, స్లాటర్ హౌజ్ వేలంపాట నిర్వహించారు. తైబజార్ వేలంపాటలో 24 మంది ఔత్సాహికులు పాల్గొనగా, కబీర్ హైమద్ అనే వ్యక్తి రూ.21 లక్షల 30 వేలకు పట్టణ తైబజార్ కాంట్రాక్టును దక్కించుకున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ తెలిపారు. స్లాటర్ హౌజ్ వేలంపాటలో 11 మంది హాజరై కాంట్రాక్టు దక్కించుకునేందుకు పోటీ పడ్డారని, కాని నిర్దేశిత ధర రాకపోవడంతో ఆ వేలంపాటను వాయిదా వేసినట్టు పేర్కొన్నారు. మున్సిపల్ మేనేజర్ నరేందర్, ఆర్వో నియాజ్ పాల్గొన్నారు.

నిధులు వచ్చాయోచ్..

నగర కార్పొరేషన్‌లో కొన్ని నెలలుగా నిధులు లేక ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు ఆగిపోయాయి. ఈక్రమంలో ఇటీవల 15వ ఆర్థికసంఘం నుంచి నిధులు రావడంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నిధుల్లో సగానికి పైగా తాగునీటి సరఫరాకే వెచ్చించనున్నట్లు తెలుస్తోంది.





- 15వ ఆర్థిక సంఘం నుంచి కార్పొరేషన్‌కు రూ. 3కోట్లు
- 50శాతం నిధులు నీటి సరఫరాకే..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని చాలా ప్రాంతాల్లో సమస్యలు వెంటాడుతునే ఉన్నాయి. నగర కార్పొరేషన్ యంత్రాంగం సమస్యల పరిష్కారానికి పనులు చేపడుతున్నా సరిపడా నిధులు లేక ఎక్కడిక్కడ అభివృద్ధి పనులు ఆగిపోయాయి. ముఖ్యంగా నగరంలో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతునే ఉన్నారు. అధికారులు నిధుల కోసం ఆశగా ఎదురు చూస్తుండగా ఇటీవల కేంద్రం నుంచి ఆలస్యంగానైనా సుమారు రూ. 3కోట్ల నిధులు వచ్చాయి. దీంతో అభివృద్ధి పనులకు మోక్షం కలుగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

డివిజన్ల వారీగా కేటాయింపు..

నగర పరిధిలో 60 డివిజన్లు ఉన్నాయి. కేంద్రం నుంచి వచ్చిన నిధులను ఆయా డివిజన్లలో నెలకొన్న ప్రధాన సమస్యలైన తాగునీటికి 50శాతం వరకు, ఇతర సమస్యలకు 50శాతం వరకు నిధులు కేటాయించనున్నారు. డివిజన్ల వారీగా నిధులు కేటాయించడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. తద్వారా నగరంలోని ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభించనుంది. కొంతమంది కార్పొరేటర్లు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికి సమానంగా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

చేపట్టనున్న పనులు ఇవే..

కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నగర కార్పొరేషన్‌కు రూ. 2కోట్ల 93లక్షల, 96వేల 982ను విడుదల చేసింది. ఇందులో నుంచి 50శాతం నిధులను నీటి సరఫరా కోసం ఉపయోగించాలని ఆదేశాలు ఇచ్చింది. తాగునీటీ సరఫరాలో కలిగే ఇబ్బందులు తొలగించడం, కొత్తగా పైపులైన్‌లు వేయడం, మరమ్మతులు, తదితర సంబంధించిన పనులకే ఉపయోగించాలి. ఇందులో నుంచి కేవలం కొన్ని నిధులు మాత్రం చెత్త సేకరణకు ఉపయోగించాలని కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. అలాగే మున్సిపాలిటీలోనే రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి మరో 50శాతం నిధులు ఉపయోగించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఇందులో రోడ్లు దెబ్బతిన్నా, డ్రెయినేజీ, శానిటేషన్ అవసరాలు, సెంట్రల్‌లైటింగ్, ప్రధాన కూడళ్లు, హరితహారం, పార్కులు, డంపింగ్‌యార్డు తదితర వాటిలో నెలకొన్న సమస్యలు పరిష్కారించడానికి ఉపయోగించనున్నారు.

గైడ్‌లైన్స్ ప్రకారం ఖర్చు..

కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను గైడ్‌లైన్స్ ప్రకారం ఖర్చు చేస్తాం. నీటి సరఫరాకు 50శాతం నిధులు, రాష్ట్ర పరిధిలో ఉండే వాటికి 50శాతం నిధులు కేటాయించి ఖర్చు చేస్తాం. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం.

– మురళిమోహన్, ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి





క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్. ఎమ్మెల్సీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్‌నాగారం: బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నావంతు సహాయసహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలో మంగళవారం తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులు సమస్యలపై వినతిపత్రాన్ని ఎమ్మెల్సీకి అందజేశారు. ఆయన స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘ ప్రతినిధులు కరిపే రవీందర్, చంద్రమోహన్, విట్టల్ ప్రభాకర్, పెద్దోళ్ల నాగరాజు, అతిక్ హైమద్, బసవరాజ్, శ్రీనివాస్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, మాడవీటి వినోద్ కుమార్, గోపాలకృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరి ఆలయంలో పూజలు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామ శివారులోని త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయాన్ని ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ మంగళవారం సందర్శించారు. ఆలయంలో ఆయన పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీని సన్మానించారు. నర్సారెడ్డి, రాంరెడ్డి, లియాకత్ అలీ, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

తెయూలో జాతీయ సదస్సు



సదస్సులో పాల్గొన్న ప్రముఖ కవులు

నిజామాబాద్ రూరల్: 'తెలుగు ప్రాచీన శాస్త్ర కావ్యాలు, లక్షణ గ్రంథాలు – సమాలోచన' అనే అంశంపై తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, భారతీయ భాషా సంస్థ మైసూర్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సు ప్రారంభమైంది. మంగళవారం ప్రారంభమైన సదస్సు రెండురోజులపాటు కొనసాగనుంది. తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ లక్ష్మణచక్రవర్తి ప్రారంభోపన్యాసం చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. శాస్త్ర గ్రంథాలను చదివితే మన ప్రాచీనులు మనకందించిన శాస్త్రీయ అంశాలు తెలుస్తాయన్నారు. పావులూరి మల్లన గణితశాస్త్ర సంగ్రహనం, నాడీనిదానం, నేత్ర దర్శనం తదితర గ్రంథాల్లో శాస్త్రీయ అంశాలు దాగున్నాయన్నారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. శస్త్రం, శాస్త్రం, కావ్యం.. ఈ మూడూ కావ్యానికి ఆలంబనాలని పేర్కొన్నారు. తెయూ రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ.. సాహిత్యంపై ఇంకా పరిశోధనలు జరగాలని, ఇటువంటి సదస్సులు మరిన్ని నిర్వహించాలని కోరారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి, ఆత్మీయ ప్రొఫెసర్లు పి కనకయ్య, కమలాకరశర్మ, కేఎస్‌వీవీ. సూర్యనారాయణ మూర్తి, డాక్టర్ గోలిపెంచల ప్రసాద్, కోయి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌కు సన్మానం





తాహెర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మానాల మోహన్‌రెడ్డి.. ప్రొఫెసర్ లింబాద్రి

ఖలీల్‌వాడి/సిరికొండ: హైదరాబాద్‌లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా తాహెర్‌బిన్‌హందాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లి, తాహెర్‌ను సన్మానించారు. అలాగే రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్ల హుస్సేన్‌ను సన్మానించారు. డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, దయాకర్‌గౌడ్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, బాకారం రవి, ఎర్రన్న, భూషణ్‌రెడ్డి, మల్లేష్, లింబాద్రి, నరేష్, నర్సారెడ్డి, పెద్దన్న, భూమాగౌడ్, బాలయ్య ఉన్నారు.

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని 50వ డివిజన్ నల్ల హనుమాన్ ఆలయంలో మంగళవారం రెడ్డికా సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని, పూజలు నిర్వహించారు. జ్ఞానేశ్వర్, యాగ్రం ప్రకాష్, సుధాకర్, రమేష్, వంశీ, నర్సింగ్, నర్సయ్య, నాగోల్ల లక్ష్మీనారాయణ, రాఘవేందర్, మఠం పవన్, దీపక్, బాలకృష్ణ, ఆనంద్, పవన్ పాల్గొన్నారు.

8న లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ సిటీ: నగర శివారు బోర్గాం(పి) వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి మహా ఆలయంలో ఈ నెలా 8న మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 7గంటలకు స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు అరుణ్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. లింగోద్భవ కాలం రాత్రి 12.30 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు ఎల్లమ్మ విగ్రహానికి అభిషేకం, ప్రత్యేకపూజలు చేశారు. బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. గౌడ సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నగరంలో నేడు..

విద్యుత్ వినియోగదారుల సదస్సు

నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని డీ–2 సెక్షన్ తిలక్‌గార్డెన్ సబ్‌స్టేషన్‌లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి సీజీఆర్ ఫ్2, చైర్ పర్సన్– మెంబర్ టెక్నికల్ ఎస్. రామకష్ణ, మెంబర్ ఫైనాన్స్ ఎల్. కిషన్, ఫోర్త్ మెంబర్ రాజా గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. డీ2 సెక్షన్ తిలక్ గార్డెన్, డీ3 సెక్షన్ దుబ్బ, డీ9 సెక్షన్ సుభాష్ నగర్, డీ5 సెక్షన్ గంగాస్థాన్ వినియోగదారులు తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.



గాయత్రినగర్ వద్దగల వాగులో పేరుకుపోయిన చెత్త

డ్రెయినేజీని శుభ్రం చేయరూ!

నగరంలోని గాయత్రినగర్ శ్మశాన వాటికకు ఆనుకొని ఉన్న పూలాంగ్‌కు వెళ్లే మురికి కాలువ వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయింది. దీంతో మురికినీరు ప్రవాహం అంతంత మాత్రంగా పోవడంతో దుర్వాసన వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్న సొసైటీల చైర్మన్లు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నిజామాబాద్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు సహకార సంఘాల చైర్మన్లు చింత శ్రీనివాస్‌రెడ్డి, పైసాస్వామి, శ్రీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, నాగేశ్వరరావు, రామకృష్ణ, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, జితేందర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మోపాల్ మండలంలోని సొసైటీ డైరెక్టర్లు కూడా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో రైతుల నడ్డి విరిచిందని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని జోస్యం చెబుతున్నారని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. అదే విధంగా బీజేపీ నేతలు రాముడి పేరుతో రాజకీయాలు చేస్తూ పబ్బం గడుతున్నారన్నారు. బీజేపీ పార్టీ చిత్తశుద్ధి ఉంటే బీసీ గణన వెంటనే చేపట్టాలని సవాలు విసిరిరారు. పసుపుపంటకు రేటు వస్తుందంటే అది కేవలం బీజేపీతోనే అని ఆ పార్టీ నాయకులు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. కిసాన్‌కెత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తారాచంద్‌నాయక్, అమృతాపూర్ గంగాధర్, ఆగ్గుభో జన్న, మునిపల్లి సాయరెడ్డి, వాసు, సల్మాన్, రాంరెడ్డి, కొర్వ రాజేంద్రప్రసాద్, మోతుకూరి నవీన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

'మున్నూరుకాపు కార్పొరేషన్' ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న మున్నూరుకాపు సంఘ నేతలు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ హామీ పెట్టిందని, ఈమేరకు ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. మాట ఇచ్చినట్లుగానే వెంటనే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి మున్నూరుకాపులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎడ్ల రవి, ఆకుల సుజాత, బండి సంజీవ్, దేషెట్టి శివ, గాండ్ల లింగం, చిన్నారెడ్డి, మధుసూదన్, ఆకుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,500	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	59,477		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	వ్యూహం (తెలుగు) - 10.55 ఊరు పేరు భైరవ కోన - 01.30, సమరసింహా రెడ్డి - 4.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 7.30, 10.30
స్క్రీన్-2	చారి-111 (తెలుగు) - 11.00, 1.40, హనుమాన్ - 04.30 వ్యూహం - 07.30 కిక్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మా ఊరి రాజారెడ్డి (తెలుగు) - 10.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 1.30, భూతద్దం భాస్కర్ - 4.20, 10.20, ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 11.00, 1.55, 4.50, 7.45, 10.40
స్క్రీన్-2	డ్యూన్ - 2 (ఇంగ్లీష్) - 10.00 చారి 111 - 1.35, 10.10 వ్యూహం - 4.25 భూతద్దం భాస్కర్ (తెలుగు) - 7.10
స్క్రీన్-3	భూతద్దం భాస్కర్ (తెలుగు) - 12.10, డ్యూన్-2 (ఇంగ్లీష్) - 3.10, 6.40, 10.10
స్క్రీన్-4	ఇంటి నెం.13 (తెలుగు)-1.05, కిక్ - 3.50, ఆర్టికల్ 370 (హిందీ) 7.15
దేవి	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు)
నటరాజ్	ఇంటి నెం. 13 (హిందీ)
లలితామహల్	సమరసింహా రెడ్డి - 11.00, 9.15 కిక్ (తెలుగు) - 2.15, 6.00
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)

సంక్షిప్తం

టీఎంసీ దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): డిచ్‌పల్లి మండలకేంద్రంలో మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, టీఎంసీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్‌ఖాలీ ప్రాంతంలో పలువురు మహిళలు జిహాదీ గ్రూపు ద్వారా లైంగికంగా దోపిడీకి గురవుతున్నారన్నారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. శివ, అమృత్ చారి, రాకేష్, హరికృష్ణ, ప్రమోద్, నాగరాజు, సమీర్, అజయ్, మహర్షి, అక్షయ్, మోహన్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): ధర్మారం (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు రాజేంద్ర కుమార్ విక్రమ్, నాగేశ్వర్ రావు, రామకృష్ణ, ప్రశాంత్, వినోద్, అక్షయ, సౌజన్య, హెచ్ఎం సంధ్య నాయక్ పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



నిజామాబాద్‌రూరల్(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మంగళవారం వారు మద్దతు తెలిపారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, నాయకులు రవీందర్, అక్షయ్, హనుమాండ్లు, దేవిక తదితరులు పాల్గొన్నారు.